## Demonstration cum Farmers Training on Rugose Spiralling Whitefly Management

All India Coordinated Research Programme on Biological Control (AICRP on BC), ANGRAU centre, Anakapalle was organized demonstration cum training programmes on farm level production of entomopathogenic fungi, *Isaria fumosorosea* (NBAIR Pfu-5) for the management of rugose spiralling whitefly (RSW) in collaboration with ICAR-National Bureau of Agricultural Insect Resources (ICAR-NBAIR), Bangalore from 4-7$^{th}$ February, 2020. Field survey on infestation of RSW on coconut and other crop plants was conducted in Ranasthalam Mandal, Srikakulam on 4$^{th}$ February, 2020. RSW infestation was reduced drastically wherever *Encarsia guadelouae* and *Isaria fumosorosea* was sprayed.





Interestingly, well establishment of parasitoid, *Encarsia guadeloupae* was observed in coconut plantation with banana as intercrop which inoculated during November, 2019. During our survey in November 2019, it was no natural parasitism was observed and subsequently the parasitoid was inoculated twice for augmentation. ICAR-NBAIR in collaboration with RARS, conducted field demonstration with ICAR-NBAIR strain of *Isaria fumosorosea* (Pfu-5) for the management of RSW during November, 2019 and during



present survey it was observed that natural occurrence of this fungus *Isaria* fumosorosea on different kife stages of RSW**.** RSW population was reduced significantly with two sprays Pfu 5 and two releases (November 2019 & December, 2019) of *E. guadelouape*.

**Training on farmer level production of entomopathogenic fungi, *Isaria fumosorosea* (NBAIR- pfu 5)**

Total three training programme was conducted at RARS, Anakapalle, Koyyam village (Etcherla Mandal) and Palle on 5th, 6th and 7th February 2020, respectively. Miss. Poornesha, ICAR-NBAIR, Bangalore imparted hands on training on farm level production techniques of *Isaria fumosorosea* for farmers. Total about 200 coconut farmers, official of Dr. Reddys foundation and Department of Horticulture officials of Visakhapatnam, Vizianagaram and Srikakulam districts benefitted from training.






This training programme on farm level production of *Isaria fumosorosea* was widely covered in local newspapers (Telugu) for the benefit of large section of farming community and other stakeholders in the Andhra Pradesh. Dr (Mrs.). M. Visalakshi, Professor (Entomology), RARS, Anakapalle organized and Miss Sumalatha, B.V and Mis Poornasha from ICAR-NBAIR participated as resource person for these demonstration cum training programme.

## తెల్లదోమ నివారణకు చర్యలు చేపట్టాలి

కొయ్యాం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: కొబ్బరిసాగులో రైతులకు నష్టం వాటిల్లేందుకు ప్రధాన కారణమవుతున్న తెల్లదోమ నివారణకు రైతులు ఇసారియా శిలీంధ్రం తయారుచేసుకొని దాన్ని వాడటం వల్ల తెల్లదోమను నివారించుకోవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం (రీజనల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్) ప్రధాన శాస్త్రవేత్త డా. ఎం. విశాలాక్షి అన్నారు. ఎచ్చెర్ల మండలం కొయ్యాం పంచాయతీలో గురువారం సుందరరాజు తోటలో కొబ్బరి రైతులకు తెల్లదోమ నివారణకు చేపట్టాల్సిన చర్యలు, జాగ్రత్తలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవ నియంత్రణ పద్ధతి అయిన ఇసారియా శిలీంధ్రంను తయారుచేసుకొని దాన్ని సక్రమంగా వినియోగించే విధానాలు పాటించాలన్నారు. దీనివల్ల చాలా వరకూ ఈ తెల్లదోమను అరికట్టవచ్చన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సంస్థ, బెంగుళూరుకు చెందిన స్కాలర్ పూర్ణేషా, ఉద్యానశాఖాధికారి పి. స్వాతిలు తెల్లదోమ వ్యాప్తి, వాటి నివారణకు ముందుస్తుగా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, వాటిని అవలంబించాల్సిన పద్ధతులను వివరించారు.



మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త డా. ఎం.విశాలాక్షి

సాక్షి 24|7 శనివారం 8-2-2020 శ్రీకాకుళం

SRIKAKULAM గరిష్ఠం 28.0 /కనిష్ఠం 21.0

## తెల్లదోమ నివారణపై అవగాహన

రణస్థలం: సర్పిలాకార తెల్లదోమ నివారణకు కొబ్బరి రైతులందరూ సామూహికంగా కృషి చేయాలని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం(అనకాపల్లి) ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.విశాలక్షి అన్నారు. మండలంలోని వెంకటరావుపేటలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మిత్ర, అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రూగోస్‌గా పిలవబడే సర్పిలాకార తెల్లదోమను రెండేళ్ల క్రితం గుర్తించామని తెలిపారు. వీటి నివారణకు రసాయనిక మందులు పిచికారీ చేయడం కారణంగా సహజ సిద్ధమైన మిత్ర పురుగులు నాశనమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. దోమ ఉధృతిని తగ్గించడంలో సాయపడే ఎన్కార్సియా గాడిలోపే అనే పరాన్న జీవి గుడ్లను కొబ్బరి తోటల్లో నవంబర్‌లో విడుదల చేశామన్నారు. అవి వేగంగా వృద్ధి చెందుతూ తెల్లదోమ వ్యాప్తిని అరికట్టడంలో తోడ్పాటు అందిస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో జాతీయ వ్యవసాయ కీటక వనరులు విభాగం(బెంగళూరు) శాస్త్రవేత్త డాక్టర్ పూర్ణేషా, మండల ఉద్యానవన అధికారి అనూష, రెడ్డీస్ ఫౌండేషన్ ప్రాంతీయ మేనేజర్ ఆర్.హరిబాబు, సమన్వయకర్తలు తవిటినాయుడు, దేవుడుబాబు, రైతు మిత్రలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త వనజాక్షి

ప్రజాశక్తి శ్రీకాకుళం

శనివారం ఫిబ్రవరి – 8 2020


12 పేజీలు

## తెల్లదోమ నివారణకు కృషి చేయాలి

### వ్యవసాయ పరిశోధన కీటక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ విశాలాక్షి

ప్రజాశక్తి – రణస్థలం

కొబ్బరి తోటలను ఆశించిన సర్పిలాకార తెల్లదోమ నివారణకు రైతులందరూ సామూహికంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం–అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం కీటక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.విశాలాక్షి అన్నారు. శుక్రవారం స్థానిక వెంకటరావుపేటలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్– 'మిత్ర' అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సంయుక్త రైతు మిత్రుల క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 'రుగోస్' అని పిలవబడే ఈ సర్పిలాకార తెల్లదోమను మన జిల్లాలో రెండేళ్ల క్రితం గుర్తించామన్నారు. దాని యాజమాన్యంపై పరిశోధనలు చేస్తూ... రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. తెల్లదోమ నివారణకు రసాయనిక మందులు పిచికారీ చేయరాదన్నారు. దీనివల్ల సహజ సిద్ధమైన మిత్ర పురుగులు నాశనం అయ్యే అవకాశం ఉందని సూచించారు. ఇసారియా ఫ్యూమోసోరోసియా శిలీంధ్ర ద్రావణాన్ని పదిహేను రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేస్తే తెల్ల దోమ ఉధృతి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో మండల ఉద్యానశాఖ అధికారి అనూష, మిత్ర సమన్వయ కర్తలు పి.తవిటి నాయుడు, దేవుడుబాబు, నారాయణరావు, రైతు మిత్రులు సతీష్, ఉమాశంకర్, ఉద్యానశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న విశాలాక్షి